కాలనీల అభివృద్ధికి కృషి

ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

షాద్‌నగర్‌టౌన్, ఆగస్టు 25: షాద్‌నగర్ మున్సిపాలిటీలోని వార్డులకు సంబంధించిన కాలనీల అభివృద్ధి కృషి చేస్తానని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. మున్సిపాలిటీలోని 7వ వార్డుకు సంబంధించిన ఆనంద్, తిరుమల, సూర్య, ఐటెక్, శిల్పారామం కాలనీవాసులు ఆదివారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే పాల్గొనగా, కాలనీ యువజన సంఘం సభ్యులు, కాలనీవాసులు కాలనీల్లో నెలకొన్న సమస్యలను ఎమ్మెల్యేకు వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వార్డు కాలనీలను అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. కాలనీల్లో సీసీరోడ్లు, అంతర్గత మురుగుకాలువలు, ఇంటింటి నల్లాలను ఏర్పాటు చేసేందుకు రూ. 5కోట్లను కేటాయిస్తామన్నారు. సమావేశంలో పెంజర్ల మాజీ సర్పంచ్ శంకర్, నాయకులు శ్యామ్‌సుందర్‌రెడ్డి, బాబార్‌ఖాన్, తిరుపతిరెడ్డి, చెన్నయ్య, బస్వం, శ్రీకాంత్‌రెడ్డి, బాల్‌రాజు, 7వ వార్డు ఇన్‌చార్జి ప్రవీణ్, యువజన సంఘం అధ్యక్షుడు గోపాల్‌రెడ్డి, గౌరవ అధ్యక్షుడు మాణిక్‌ప్రభు, గంగిరెడ్డి, శ్రీనునాయక్, ఆంజనేయులు, సభ్యులు, కాలనీవాసులు శ్రీకాంత్, రవి, శివ, సాయి, శ్రీకాంత్, వెంకటేశ్, హైమద్, నర్సింహ, సంజూనాయక్, రాజు, రమేశ్ పాల్గొన్నారు.

కాలనీవాసుల సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

పనుల్లో నాణ్యతా ప్రమాణాలు పాటించాలి

ఎమ్మెల్యే కాలె యాదయ్య

చేవెళ్లటౌన్, ఆగస్టు 25: చేవెళ్ల నియోజకవర్గ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తానని ఎమ్మెల్యే కాలె యాదయ్య అన్నారు. చేవెళ్ల మండల కేంద్రంలోని గ్రామాలకు వెళ్లే సీసీ రోడ్డు పనులను నాయకులతో కలిసి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. గ్రామాలకు రోడ్డు సౌకర్యం బాగుంటేనే గ్రామాలు, పట్టణాలు అభివృద్ధి చెందుతాయని చెప్పారు. గ్రామాలకు వెళ్లే రోడ్లు వర్షాలకు పూర్తిగా దెబ్బతిన్నాయని, వాటిని కూడా త్వరగా బాగు చేయిస్తామన్నారు. సీసీ రోడ్డు పనుల్లో నాణ్యతా ప్రమాణాలు పాటిస్తూ పనులు పూర్తిచేయాలని కాంట్రాక్టర్లలను ఆదేశించారు. కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ మర్పల్లి మాలతి, చేవెళ్ల గ్రామ మాజీ సర్పంచ్ బండారి శైలజాఆగిరెడ్డి, చేవెళ్ల పీఏసీఎస్ చైర్మన్ దేవర వెంకట్‌రెడ్డి, మాజీ ఎంపీటీసీ రాములు, మాజీ ఉపసర్పంచ్ యాదయ్య, నాయకులు కృష్ణారెడ్డి, శ్రీనివాస్, రామకృష్ణ పాల్గొన్నారు.

చేవెళ్లలో సీసీ రోడ్డు పనులను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే యాదయ్య

శిబిరంలో పరీక్షలు నిర్వహిస్తున్న వైద్యులు

ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన

చేవెళ్ల రూరల్, ఆగస్టు 25 : చేవెళ్ల మండల పరిధిలోని అంతారం గ్రామంలో ఆదివారం ఆర్గానో, శ్రీశ్రీ హోలిస్టిక్స్ దవాఖాన సౌజన్యంతో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా ఈ శిబిరంలో 120 మందికి అన్ని రకాల వ్యాధులకు సంబంధించి వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు అందించారు. ఈ కార్యక్రమంలో ఆర్గానో ఫౌండర్ అడిగోపుల విజయదుర్గ, మాజీ సర్పంచ్ సులోచనాఅంజన్‌గౌడ్, వైద్యులు ఎంఏ.రషీద్, నాగరాజు, ఆర్గానో డిప్యూటీ మేనేజర్ రవీందర్, బీఆర్ఎస్ నాయకులు వీరాంజనేయులు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

ఘనంగా జైపాల్‌యాదవ్ జన్మదినం

స్థానిక నాయకులతో కలిసి కేక్ కట్ చేసిన మాజీ ఎమ్మెల్యే

శుభాకాంక్షలు తెలిపిన పార్టీ నేతలు, కార్యకర్తలు

బస్టాండ్ ఆవరణలో బీఆర్ఎస్ నాయకులతో కలిసి కేక్ కట్ చేస్తున్న మాజీ ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్

ఆమనగల్లు, ఆగస్టు 25: ఆమనగల్లు పట్టణంలోని బస్టాండ్ ఆవరణలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పోనుగోటి అర్జున్‌రావు ఆధ్వర్యంలో కల్వకుర్తి మాజీ ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన స్థానిక నాయకులతో కలిసి కేక్ కట్ చేశారు. అనంతరం పట్టణంలోని సేవాలాల్ గుట్ట సమీపంలో మొక్కలు నాటారు. అనంతరం గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో రూ.2 కోట్లతో చేపట్టిన సేవాలాల్ గుడి, కమ్యూనిటీ హాల్ నిర్మాణ పనులను వారు పరిశీలించారు. కార్యక్రమంలో డీసీసీబీ డైరెక్టర్ గంప వెంకటేశ్‌గుప్తా, మాజీ ఎంపీటీసీ కుమార్, మండల ప్రధాన కార్యదర్శి శంకర్, ఉపాధ్యక్షుడు పరమేశ్, బీఆర్ఎస్ మున్సిపల్ అధ్యక్షుడు నేనావత్ పత్యానాయక్, నాయకులు సయ్యద్ ఖలీల్, బాలస్వామి, కోట శ్రీనివాస్, వెంకటయ్య, రమేశ్‌నాయక్, సాయిలు, శ్రీనూనాయక్, యాదయ్య, బీఆర్ఎస్ యువజన విభాగం నాయకులు ప్రసాద్, వెంకటేశ్, రమేశ్, సతీశ్, విక్రమ్ పాల్గొన్నారు.

కడ్తాల్ మండల కేంద్రంలో..

కడ్తాల్ : కల్వకుర్తి నియోజకవర్గ ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండి సేవ చేస్తానని మాజీ ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్ అన్నారు. ఆదివారం కడ్తాల్ మండల కేంద్రంలోని ప్రధాన చౌరస్తాలో డీసీసీబీ డైరెక్టర్ వెంకటేశ్‌గుప్తా ఆధ్వర్యంలో జైపాల్‌యాదవ్ పుట్టిన రోజు వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే కేక్ కట్ చేసి నాయకులు, కార్యకర్తలకు తినిపించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ఎమ్మెల్యేగా జైపాల్‌యాదవ్ మూడు పర్యాయాలు గెలుపొంది, కల్వకుర్తి నియోజకవర్గ అభివృద్ధికి ఎంతో కృషి చేశారని తెలిపారు. కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ దశరథ్‌నాయక్, మాజీ సర్పంచ్‌లు లక్ష్మీనర్సింహారెడ్డి, రవీందర్‌రెడ్డి, తులసీరాంనాయక్, బీఆర్ఎస్ పార్టీ మండలాధ్యక్షుడు పరమేశ్, వర్కింగ్ ప్రెసిడెంట్ రాజేందర్‌యాదవ్, పట్టణ అధ్యక్షుడు వెంకటేశ్, మాజీ ఎంపీటీసీ గోపాల్, ప్రియ, నాయకులు వీరయ్య, శ్రీను, లాయక్‌అలీ, నర్సింహ, వెంకటేశ్, పంతూనాయక్, రమేశ్‌నాయక్, శ్రీశైలంయాదవ్, రామచంద్రయ్య, జమీర్, చంద్రమౌళి, గోపాల్, వినోద్, ఇర్షాద్, అంజి, కన్నునాయక్, గణేశ్, జనీల్, శ్రీకాంత్, జగదీశ్, శ్రీను, రాములు పాల్గొన్నారు.

నిరసన తెలుపుతున్న కొండకల్ గ్రామ తండా వాసులు

కబ్జాదారులపై చర్యలు తీసుకోవాలి

చేవెళ్లరూరల్, ఆగస్టు 25 : అసైన్డ్ భూములను కబ్జా చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని ఆదివారం శంకర్‌పల్లి మండలంలోని కొండకల్ తండా వాసుల నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ..మిర్సాంబ్‌కుంట, వల్లభస్వామికుంట, బిల్లా దఖల లో ఓ ప్రైవేట్ సంస్థ అసైన్డ్ భూములను కబ్జా చేసి అక్రమంగా నిర్మాణాలు చేపడుతున్నదని.. ఈ విషయంపై పోలీసులకు ఫిర్యాదు చేసినా వారు పట్టించుకోవడంలేదని ఆవేదన వ్యక్తం చేశారు. తండా లో శ్మశాన వాటికలను ధ్వంసం చేసి తండావాసులను బెదిరిస్తున్నార ని పేర్కొన్నారు. ప్రభుత్వం చర్యలు తీసుకొని న్యాయం చేయాలని వేడుకున్నారు. నిరసనలో తండావాసులు శంకర్‌నాయక్, చందర్‌రెడ్యా, రవి, రమేశ్, లక్ష్మణ్, దుణ్యా, గోపాల్, శంకర్, రమేశ్, బాలు, బాబు, స్లోమా, శంకర్, సురేశ్, రాజు, రవి, మూడవత్ రాజు తదితరులు పాల్గొన్నారు.

ఆర్థికసాయం అందజేత

షాబాద్, ఆగస్టు 25: షాబాద్ మండల పరిధిలోని హైతాబాద్ గ్రామంలో దాసరి జంగమ్మ కూతురు పెండ్లికి ఆదివారం షాబాద్ మండల మాజీ కో-ఆప్షన్ సభ్యుడు ఎండీ చాంద్‌పాషా రూ.11వేల నగదు అందజేశారు. ఆయన వెంట మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ సూదయాదయ్య, మాజీ సర్పంచులు పి. దర్శన్, శేఖర్, బీఆర్ఎస్ మాజీ అధ్యక్షుడు కొండా రాజుగౌడ్, మాజీ ఉప సర్పంచ్ గోపాల్, గ్రామస్తులు ఆంజనేయులు, సాయిలు ఉన్నారు.

అపూర్వ సమ్మేళనం

షాబాద్, ఆగస్టు 25 : మండల కేంద్రంలోని జడ్పీహెచ్ ఎస్‌లో 2001-2002లో టెన్త్ పూర్తి చేసిన పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఆదివారం షాబాద్ ఎంఎస్ గార్డెన్‌లో ఘనంగా జరిగింది. 180 మంది విద్యార్థులకుగాను 100 మంది హాజరయ్యారు. చిన్ననాటి విషయాలను గుర్తు చేసుకున్నారు. అప్పట్లో పాఠాలు బోధించిన గురువులను పూలమాలలు, శాలువాలతో ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో రిటైర్డ్ ప్రధానోపాధ్యాయుడు నర్సింహులుగౌడ్, ఉపాధ్యాయులు యాదగిరిచారి, నర్సింహులు, కుమారస్వామి, లింగం, రాంరెడ్డి, కిష్టయ్య, శ్రీశైలం, రమేశ్‌యాదవ్, మంజుల, పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రసాద్ మండల్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న నాయకులు

బిందేశ్వరి ప్రసాద్ మండల్‌కు ఘన నివాళి

షాబాద్, ఆగస్టు 25: బాబు బిందేశ్వరి ప్రసాద్ మండల్ జయంతిని ఆదివారం షాబాద్ మండల కేంద్రంలో నిర్వహించారు. అనంతరం పూలే విగ్రహం వద్ద కుల సంఘాల నాయకులు, పార్టీల నాయకులు బిందేశ్వరి ప్రసాద్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో బీసీసేన జాతీయ అధ్యక్షుడు బర్క కృష్ణయాదవ్, ప్రజాచైతన్య సమితి రాష్ట్ర అధ్యక్షుడు రాపోల్ నర్సింహులు, కుర్మ సంఘం మండల అధ్యక్షుడు పాండు, బీజేపీ మండలాధ్యక్షుడు కిరణ్‌కుమార్, నాయకులు చందిప్ప జంగయ్య, విఠలయ్య, శ్రీశైలం, మల్లయ్య తదితరులున్నారు.

పడితే.. ప్రమాదమే..

ప్రచార ఆర్భాటాలు కొందరికి ప్రాణ సంకటంగా మారుతున్నాయి. భారీ హోర్డింగుల ఏర్పాటు సమయంలో కనీస జాగ్రత్తలు తీసుకోకపోవడం ప్రమాదాలను తెచ్చిపెడుతున్నది. మున్సిపాలిటీ పరిధి తట్టిఅన్నారం - కుంట్లూరు రోడ్డులో ఓ భవనంపై ఉన్న హోర్డింగుకు ఫ్లెక్సీలు కడుతున్నారు. అంత ఎత్తున ఎలాంటి జాగ్రత్తలు తీసుకోకుండా హోర్డింగులను ఇలా ప్రమాదకరంగా ఏర్పాటుచేస్తూ కనిపించారు. - పెద్దలంబర్‌పేట, ఆగస్టు 25

బైక్‌ను ఢీకొట్టిన లారీ

తల్లీకూతురు మృతి.. పలువురికి స్వల్ప గాయాలు

కొత్తూరు, ఆగస్టు 25 : మద్యం మత్తులో వేగంగా లారీ నడుపుతూ ముందున్న బైక్‌ను ఢీకొట్టిన ఘటనలో తల్లీకుమార్తెలు మృతి చెందారు. ఈ ఘటన కొత్తూరు మున్సిపాలిటీ పరిధిలోని చేగూరు రోడ్డు వద్ద ఆదివారం జరిగింది. కొత్తూరు సీఐ నరసింహారావు కథనం ప్రకారం.. షాద్‌నగర్‌కు చెందిన కర్ణకోట సాయికృష్ణ, భార్య కావ్య ఇద్దరు కుమార్తెలతో కలిసి ఉప్పుగూడకు వెళ్తున్నారు. అయితే వారు కొత్తూరు మున్సిపాలిటీలోని చేగూరు రోడ్డు వద్దకు రాగానే హుగ్లీ నుంచి హైదరాబాద్‌కు వెళ్తున్న లారీ వేగంగా దూసుకొచ్చి వారి బైక్‌ను ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో సాయికృష్ణ భార్య కావ్య(25), చిన్న కుమార్తె అనన్య(1) అక్కడికక్కడే మృతి చెందారు. ఆ లారీ వేగంగా వెళ్లి మరో బైక్, ఆటోనూ ఢీకొట్టింది. ఆటోలో ఉన్న వారికి స్వల్ప గాయాలయ్యాయి. మృతురాలు భర్త సాయికృష్ణ ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ తెలిపారు. అయితే సాయికృష్ణ మెకానిక్‌గా పనిచేస్తున్నాడు. లారీ డ్రైవర్ షేక్ మహమూద్ మద్యం మత్తులో ర్యాష్ డ్రైవింగ్ చేయడంతోనే ఈ ప్రమాదం జరిగిందని అతడిని అదుపులోకి తీసుకున్నట్లు సీఐ చెప్పారు.

ఆమనగల్లు : నవచైతన్యకాలనీలో జరిగిన ఉత్సవంల్లో పాల్గొన్న ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి

ఆమనగల్లులో బోనాలతో ఆలయానికి బయలుదేరుతున్న మహిళలు

తెలంగాణ సంస్కృతికి ప్రతీక బోనాలు

ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి

ఊరూరా వైభవంగా ఉత్సవాలు

అమ్మవార్లకు నైవేద్యం సమర్పించిన మహిళలు

ఆకట్టుకున్న పోతరాజుల విన్యాసాలు

ఆమనగల్లు, ఆగస్టు 25 : తెలంగాణ సంస్కృతీసంప్రదాయాలకు ప్రతీక బోనాలని ఎమ్మెల్యే కసి రెడ్డి నారాయణ రెడ్డి అన్నారు. ఆమనగల్లు మున్సిపాలిటీ పరిధిలో ఆదివారం గౌడ, రజక, ఎస్సీ, ముదిరాజ్, వడ్డెర కులస్తులు బోనాల పండుగను వైభవంగా నిర్వహించారు. నవచైతన్య కాలనీలో జరిగిన మైసమ్మ బోనాలకు రాష్ట్ర పొల్యూషన్ బోర్డు సభ్యుడు ఠాగూర్ బాలాజీసింగ్‌తో కలిసి ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా హాజరై ఆలయాల్లో ప్రత్యేక పూజలు చేశారు. సాయంత్రం మహిళలు బోనాలతో ఊరేగింపుగా ఆలయాలకెళ్లి నైవేద్యాన్ని సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. ఉత్సవాల్లో నాయకులు జంగయ్య, వెంకటేశ్, శ్రీనివాస్‌గౌడ్, మహేశ్, యాదయ్య, జానయ్య, శ్రీశైలం, రాజు, రాములు, జగన్, మానయ్య, కుల సంఘాల నాయకులు రాము, అల్లాజీగౌడ్, గంగారవి, నిరంజన్‌గౌడ్, మల్లేశ్, వెంకటయ్య పాల్గొన్నారు.

కుమ్మరిగూడలో..

షాబాద్ : షాబాద్ మండలంలోని కుమ్మరిగూడ గ్రామంలో మహంకాళి బోనాలు అంగరంగా వైభవంగా నిర్వహించారు. ఆదివారం మహంకాళి దేవాలయంలో పూజలు చేసి సాయంత్రం మహిళలు బోనాలతో ఊరేగింపుగా వెళ్లి అమ్మవారికి నైవేద్యం సమర్పించారు. ఈ ఉత్సవాల్లో శివసత్తుల పూనకాలు, పోతరాజుల విన్యాసాలు అందరినీ ఆకట్టుకున్నాయి. మండలంలోని ముద్దెంగూడ, సంకెపల్లిగూడ గ్రామాల్లో బోనాలు ఘనంగా నిర్వహించారు.

దండుమైలారం, ఎలిమినేడు గ్రామాల్లో

ఇబ్రహీంపట్నంరూరల్ : మండల పరిధిలోని దండుమైలారం, ఎలిమినేడు గ్రామాల్లో ఆదివారం పోచమ్మతల్లి బోనాల ఉత్సవాలు భక్తులు కనుల పండువగా నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు పెద్ద ఎత్తున బోనాలతో ఊరేగింపుగా వెళ్లి అమ్మవారికి నైవేద్యం సమర్పించారు. మండల పరిధిలోని దండుమైలారం గ్రామంలో మాజీ సర్పంచ్ రవణమోని మల్లీశ్వరీ జంగయ్య ఆధ్వర్యంలో ఫలహార బండి ఊరేగింపు అంగరంగా వైభవంగా నిర్వహించారు. ఎలిమినేడు గ్రామంలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు ప్రశాంత్‌రెడ్డి ఆధ్వర్యంలో బోనాల ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు.

ఇబ్రహీంపట్నంలో ..

ఇబ్రహీంపట్నం : ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీలో ఆదివారం ఊరపోచమ్మ బోనాలు ఘనంగా జరిగాయి. మున్సిపాలిటీ పరిధిలోని బృందావన్‌నగర్, భాగ్యనగర్, వెంకటరమణనగర్ కాలనీలతో పాటు వివిధ ప్రాంతాల్లోని ఆలయాల్లో కూడా ప్రజలు పెద్ద ఎత్తున హాజరై బోనాలు సమర్పించారు. ఊరపోచమ్మ ఆలయంలో ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డితో పాటు పలువురు ప్రముఖులు హాజరై పూజలు చేశారు. సాయంత్రం పలు యువజన సంఘాల ఆధ్వర్యంలో ఘట్టాల ఊరేగింపు నిర్వహించారు.

కుల దేవతలకు..

కడ్తాల్ : మండల కేంద్రంలో కుల దేవతలైన కామారాతి-బీరప్పస్వామి, పెద్దమ్మతల్లి, మైసమ్మతల్లి, ఈదమ్మతల్లి, మాడేల్‌స్వామి ఆలయాల బోనాలను ఘనంగా నిర్వహించారు. గ్రామాల్లోని ప్రధాన వీధులగుండా ఊరేగింపుగా వెళ్లి కుల దేవతలకు నైవేద్యాన్ని సమర్పించారు. ఈ ఉత్సవాల్లో మాజీ ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్, మాజీ జడ్పీటీసీ దశరథ్‌నాయక్, పీఏసీఎస్ చైర్మన్ వెంకటేశ్‌గుప్తా, మాజీ సర్పంచ్ లక్ష్మీనర్సింహారెడ్డి, మాజీ ఎంపీటీసీ శ్రీనివాస్‌రెడ్డి, బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాఘవేందర్, మండలాధ్యక్షుడు వెంకటేశ్, నాయకులు భాస్కర్‌రెడ్డి, నర్సింహ, హన్మానాయక్, మహేశ్, అశోక్, బుచ్చయ్య, కృష్ణయ్య, యాదయ్య, శ్రీనివాస్, సత్యం యాదవ్, రాములు, మల్లేశ్‌గౌడ్, అంజయ్య, జంగయ్య, భిక్షపతి, సత్తయ్య, శివ, శ్రీను, లక్ష్మణ్, వివిధ రాజకీయ, కుల సంఘాల నాయకులు పాల్గొన్నారు.

యాచారం : యాచారం మండలంలో ఆదివారం ఘనంగా బోనాలు జరిగాయి. భక్తులు అమ్మవారికి బోనం సమర్పించి కోరిన కోర్కెలు తీర్చాలని మొక్కులు సమర్పించుకున్నారు.

కడ్తాల్ : మండల కేంద్రంలో కుల దేవతలకు బోనాల ఊరేగింపు

యాచారం మండలంలో మేడిపల్లిలో బోనాల ఊరేగింపు

ఆమనగల్లులో బోనంతో యువతి

కడ్తాల్‌లో బోనంతో మహిళ

ఇబ్రహీంపట్నంలో..

షాబాద్ : కుమ్మరిగూడలో మహంకాళి అమ్మవారికి..

ఇబ్రహీంపట్నంలో.. అమ్మవారికి బోనాలు సమర్పించేందుకు వెళ్తున్న మహిళలు